సోమవారం 17-6-2024

# ముందడుగు

సంపుటి: 2 సంచిక: 2 పేజీలు: 5 | ₹6

EPAPER.MUNDADUGU.COM

దినపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD


మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచేయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..


Mundadugu whatsapp: 9491114616

email: mundadugu111@gmail.com




## అమెరికా ఎన్నికల్లో ఈవీఎంలు వద్దు

వివరాలు 4లో



## భారత్‌లో ఈవీఎంలు బ్లాక్ బాక్సుల వంటివి

వివరాలు 3లో



## నీట్ అవకతవకలపై సుప్రీంకోర్టుతో విచారణ జరపాలి

వివరాలు 2లో



వివరాలు 5లో

# జూన్ 30 నాటికి 6 గనులను..
# వేలం వేయండి



తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం సూచన

ముందడుగు తెలంగాణ

తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదేళ్లలో ఒక్క మినరల్ బ్లాక్‌ను కూడా వేలం వేయలేదని కేంద్ర గనుల శాఖ వెల్లడించింది. జూన్ 30 నాటికి కనీసం ఆరింటికి వేలం పూర్తి చేయాలని సూచించింది. ఇప్పటికే రాష్ట్ర సర్కార్‌కు 11 బ్లాకుల జియాలాజికల్ నివేదికలను పంపినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. వీటిలో ఐదు ఇనుప ఖనిజం, ఐదు సున్నపురాయి, ఒకటి మాంగనీస్ బ్లాకు ఉన్నట్లు తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర గనుల శాఖ పలుమార్లు గుర్తు చేసినప్పటికీ.. ఒక్క బ్లాక్‌ను కూడా వేలం వేయలేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో జూన్ 30 నాటికి కచ్చితంగా కనీసం ఆరింటికి వేలం పూర్తిచేయాలని సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర మంత్రిత్వశాఖ లేఖ రాసింది. ఈ విషయంలో విఫలమైతే.. ఆ ప్రక్రియను కేంద్రమే చేపట్టాల్సి వస్తుందని స్పష్టం చేసింది. మినరల్ బ్లాకుల వేలం ప్రక్రియ 2015లో ప్రారంభమైంది. 2021లో నిబంధనలను సవరించారు. వాటి ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట గడువులోగా వేలం ప్రక్రియను పూర్తి చేయాలి. లేదంటే వాటిని నిర్వహించే అధికారం కేంద్రానికి సంక్రమిస్తుంది. కొత్త విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి దేశవ్యాప్తంగా 354 ప్రధాన మినరల్ బ్లాక్‌లను వేలం వేశారు. 48 చోట్ల ఉత్పత్తి ప్రారంభమైంది. తద్వారా ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం గణనీయంగా పెరిగింది.




## ఢిల్లీ నీటి పైపులైన్లపై
# పోలీస్ పహారా

దుండగులు ధ్వంసం చేస్తారని హెచ్చరికలు

15 రోజులపాటు గస్తీ నిర్వహించే ఏర్పాట్లు

వివరాలు 2లో

2 GENERALNEWS జనరల్ వార్తలు

ముందడుగు

సోమవారం, 17-6-2024, హైదరాబాద్



## నీట్ అవకతవకలపై సుప్రీంకోర్టుతో విచారణ జరపాలి

కేంద్ర మాజీ మంత్రి కపిల్ సిబల్ డిమాండ్

ముందడుగు జాతీయం

దేశంలో నీట్ పరీక్ష విధానంపై జరిగిన అవకతవకలపై సుప్రీం కోర్టు ఏర్పాటు చేసే బృందంతో దర్యాప్తు జరిపించాలని కేంద్ర మానవవనరుల శాఖ మాజీ మంత్రి కపిల్ సిబల్ డిమాండు చేశారు. భవిష్యత్తులో ఈ పరీక్షను సమర్థవంతంగా ఎలా నిర్వహించాలనే దానిపై అన్ని రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. పీటీఐ వార్త సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన.. ప్రధానమంత్రి మౌనంగా ఉండటం సరికాదన్నారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో అన్ని రాజకీయ పార్టీలు ఈ అంశాన్ని బలంగా లేవనెత్తాలని సిబల్ విజ్ఞప్తి చేశారు. అయితే, ఇది చర్చకు రాకపోవచ్చని, కోర్టు పరిధిలో ఉందని పేర్కొంటూ ప్రభుత్వం దీనిని అనుమతించక పోవచ్చన్నారు. "నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విధానంలో అవినీతి జరిగిందంటూ మీడియాలో వార్తలు గుప్పుమంటున్నాయి. గుజరాత్‌లో చోటుచేసుకున్న కొన్ని ఘటనలు ఎంతో కలవరపరిచాయి. జాతీయస్థాయిలోనూ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. తాజా పరిణామాలపై మాట్లాడుతున్న కొందరు.. గత యూపీఏ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని డైరెక్టర్లు 2010లోనే నీట్ నిబంధనలు రూపొందించారు. ఎంసీఐ అనేది ఆరోగ్యశాఖ పరిధిలోకి రాదు.. విద్యాశాఖ కిందకు వస్తుంది. అందుకే హెచ్ఆర్‌డీ మంత్రిగా నాకు దాంతో సంబంధం లేదు" అని కపిల్ సిబల్ పేర్కొన్నారు.

## నిరాశ్రయులకు దుస్తులు పంపిణి

ముందడుగు హైదరాబాద్

హైదరాబాద్ మహానగరంలో రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులకు సై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు అందించి ఆహారంగా అరటిపండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, నీళ్ల ప్యాకెట్స్ పంపిణీ చేసారు. తమ అవసరాలను గుర్తించి దుస్తులు పంపిణీ చేసినందుకు అనాథలు నిరాశ్రయులు సై ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని సేవసభ్యులు హరీష్ కుమార్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ నీటి పైపులైన్లపై పోలీస్ పహారా

దుండగులు ధ్వంసం చేస్తారని హెచ్చరికలు

15 రోజులపాటు గస్తీ నిర్వహించే ఏర్పాట్లు



ముందడుగు ఢిల్లీ

దేశ రాజధాని నీటి సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. యమునాకు ప్రవాహం తగ్గడంతో నగరానికి నీటి ఇబ్బందులు తప్పడం లేదు. ఇదే సమయంలో నీటి సరఫరా వ్యవస్థను దుండగులు ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ జల మంత్రిత్వశాఖ కీలక చర్యలకు ఉపక్రమించింది. నగరానికి వచ్చే ప్రధాన పైపులైన్లకు పహారా కాయాలని విజ్ఞప్తి చేస్తూ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసింది. "యమునా నదికి ప్రవాహం తగ్గింది. రోజుకు 70 మిలియన్ గ్యాలన్ల నీటి కొరత ఏర్పడుతోంది. దీంతో నగరంలోని చాలా ప్రాంతాలు తీవ్ర ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. ప్రతి నీటిబొట్టూ విలువైంది. దాని పంపిణీ వ్యవస్థను రక్షించుకోవాలి" అని కమిషనర్‌కు రాసిన లేఖలో ఢిల్లీ మంత్రి ఆతిశీ పేర్కొన్నారు. నగరానికి నీటిని సరఫరా చేసే ప్రధాన పైపులైన్ల వద్ద దిల్లీ జల్ బోర్డు ఇప్పటికే గస్తీ బృందాలను ఏర్పాటు చేసిందన్నారు. నగరానికి నీటిని పంపిణీ చేసే ప్రధాన పైపులైన్లలో అనేక చోట్ల బోల్టులను తొలగించడంతో లీకేజీలు ఏర్పడుతున్నట్లు గుర్తించామని మంత్రి ఆతిశీ పేర్కొన్నారు. వీటి వెనక ఏదో దురుద్దేశం లేదా విధ్వంసం ఉందనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నగరానికి వచ్చే నీటి పైపులను ట్యాంపరింగ్ చేయకుండా రక్షించేందుకు 15 రోజులపాటు గస్తీ నిర్వహించాలని పోలీస్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. లేదంటే తాజా సంక్షోభం మరింత తీవ్రతరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## ప్రశాంతంగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష

- ముందడుగు హైదరాబాద్

హైదరాబాద్‌లో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మెహిదీపట్నం సంతోష్‌నగర్ కాలనీలోని సెయింట్ ఆన్స్ మహిళా పీజీ కళాశాలలో ఆదివారం జరిగిన పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. పరీక్ష కోసం చేసిన ఏర్పాట్లను, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, పరీక్ష పారదర్శకంగా జరిగేందుకు సీసీ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి 11.30 వరకు జరిగిన పేపర్-1 పరీక్షకు 25,875 మంది హాజరు కాగా, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4.30 గంటల వరకు జరిగిన పేపర్-2 పరీక్షకు 25,661 మంది హాజరయ్యారని తెలిపారు.

3 LOCAL NEWS
ప్రాంతీయ వార్తలు
ముందడుగు
సోమవారం, 17-6-2024, హైదరాబాద్



## ఐసీయూలో ఉన్న తండ్రి ఎదుటే కూతుళ్ల పెళ్లి

**తండ్రి కోరికను నెరవేర్చిన ఇద్దరు కుమార్తెలు**

**ముందడుగు ఉత్తరప్రదేశ్**

అనారోగ్యంతో ఆసుపత్రి ఐసీయూలో ఉన్న తండ్రి కోరికను ఇద్దరు కుమార్తెలు నెరవేర్చారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సమక్షంలో తండ్రి కళ్లెదుట వివాహం చేసుకున్నారు. ఈ అసాధారణమైన పెళ్లికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. మోహన్‌లాల్‌గంజ్ గ్రామానికి చెందిన 70 ఏళ్ల జునైద్ మియాన్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. చావుబతుకుల మధ్య ఉన్న ఆయనకు లక్నో హాస్పిటల్‌లోని ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. జునైద్ మియాన్ ఇద్దరు కుమార్తెలకు పెళ్లి సంబంధాలు కుదిరాయి. మరికొన్ని రోజుల్లో వారికి వివాహం జరుగాల్సి ఉంది. అయితే తండ్రి జునైద్ ఆసుపత్రిపాలు కావడంతో కుమార్తెలు ఆందోళన చెందారు. వారి పెళ్లి చూడాలన్న తండ్రి కోరికను నెరవేర్చారు. ఆయన కళ్ల ముందే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించారు. దీంతో ముంబైకి చెందిన వరులు లక్నో చేరుకున్నారు. మరోవైపు శనివారం జునైద్ కుమార్తెలు, వరులు, నిఖా జరిపే మత పెద్ద, ఒకరిద్దరు బంధువులు మెడికల్ దుస్తులు ధరించారు. ఐసీయూలోని మిగతా రోగులకు ఇబ్బంది కలుగకుండా, వైద్యుల సమక్షంలో చాలా సింపుల్‌గా ఐదు నిమిషాల్లో పెళ్లి తంతు పూర్తి చేశారు. అసాధారణ రీతిలో జరిగిన ఈ పెళ్లికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## భారత్‌లో ఈవీఎంలు బ్లాక్ బాక్సుల వంటివి

**వాటిని పరిశీలించేందుకు కూడా అనుమతి ఇవ్వరు**
**ఎలాన్ మస్క్ ట్వీట్‌కు రాహుల్ గాంధీ స్పందన**





**ముందడుగు జాతీయం**

ఈవీఎంలను వాడకుండా పక్కన పెట్టాలని, వాటిని హ్యాక్ చేసే అవకాశాలున్నాయని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. భారత్‌లో వినియోగించే ఈవీఎంలు బ్లాక్ బాక్సుల వంటివని.. కనీసం వాటిని పరిశీలించేందుకు సైతం ఎవరికీ అనుమతి ఇవ్వరని విమర్శించారు. ఇలాంటివి చూస్తుంటే మన ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతపై తీవ్రస్థాయిలో సందేహాలు కలుగుతున్నాయని రాహుల్ పేర్కొన్నారు. వ్యవస్థల్లో జవాబుదారీతనం లోపించినప్పుడు ప్రజాస్వామ్యం ఓ బూటకంగానే మిగిలిపోతుందన్నారు. మొబైల్ ఫోన్ సహాయంతో ఈవీఎంను హ్యాక్ చేసిన ఆరోపణలపై ముంబయి నార్త్ వెస్ట్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో 48 ఓట్లతో గెలిచిన శివసేన (ఏక్‌నాథ్ షిండే) ఎంపీ అభ్యర్థి రవీంద్ర వైకర్ బంధువుపై కేసు నమోదైన కేసుకు సంబంధించిన క్లిప్పింగ్‌ను సైతం రాహుల్ జతచేశారు. రాహుల్ గాంధీ చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇప్పటి వరకు 25వేల మందికిపైగా లైక్ చేశారు. మరో ఎలాన్ మస్క్ ట్వీట్‌పై కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సైతం స్పందించారు. భారతీయ ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరన్నారు. భారతీయ ఈవీఎంలు సురక్షితమైనవని.. వాటికి ఎలాంటి కనెక్టివిటీ లేదరన్నారు. బ్లూటూత్, వైఫై లేదని.. ఇంటర్నెట్ సదుపాయం లేదరన్నారు. రీప్రోగ్రామ్ చేయలేరని ఫ్యాక్టరీ ప్రోగ్రామ్డ్ కంట్రోలర్‌లని పేర్కొన్నారు.

## ప్రతిభావంతులైన వైశ్య పురుషులకు సత్కారం

**వైశ్య లైమ్‌లైట్ అవార్డ్ ఫర్ మెన్ పేరిట పురస్కారం**




**ముందడుగు హైదరాబాద్**

వైశ్య సంఘంలో అత్యుత్తమ ప్రతిభను చాటే ప్రతిభావంతులకు వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ ఫర్ మెన్ హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్‌లోని జెఆర్సీ కన్వెన్షన్‌లో జరిగింది. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ హోస్ట్ చేయగా, మానేపల్లి జ్యువెలర్స్ చొరవ ద్వారా నిర్వహించబడుతున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం భారతదేశవ్యాప్తంగా అద్భుతమైన విజయాలు సాధించిన 18మంది వైశ్య పురుషులను సత్కరించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం ప్రముఖులు వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్ కోలేటి దామోధర్, తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ అమరవాది, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్  గౌరవ అతిథులుగాహాజరై అవార్డులు అందజేశారు. ఎమ్మడి శివ కుమార్ స్థాపించిన వైశ్య లైమ్‌లైట్ అవార్డులు వైశ్య సంఘంలో ప్రత్యేకత మరియు గుర్తింపు కోసం పనిచేస్తోంది. మెరిటోక్రసీ మరియు పారదర్శకత పట్ల స్థిరమైన నిబద్ధతతో, ఈ అవార్డులు అపారమైన ప్రజాదరణను పొందడమే కాకుండా వారి సంబంధిత రంగాలలో ఔన్నత్యాన్ని అధిరోహించిన వ్యక్తులను గుర్తించి గౌరవిస్తున్నారు.

mundadugu 17 17-06-2024 04:04 Page 4



ముందడుగు
సోమవారం,
17-6-2024,
హైదరాబాద్

# అమెరికా ఎన్నికల్లో ఈవీఎంలు వద్దు

**ఏఐ సాయంతో హ్యాక్ చేసే ప్రమాదం.. టెస్లా, స్పేస్ఎక్స్ చీఫ్ ఎలాన్ మస్క్ ఆందోళన**

- ముందడుగు జాతీయం



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు పోలింగ్ సమయంలో హ్యాకింగ్‌కు గురవ్వడంపై టెస్లా, స్పేస్ఎక్స్ చీఫ్ ఎలాన్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంలను తొలగించడంతో హ్యాకింగ్‌ను నివారించొచ్చని సూచించారు. అమెరికా నియంత్రణలోని ప్యూర్టో రికోలో ఇటీవల నిర్వహించిన ప్రైమరీ ఎన్నికల్లో అవకతవకలు చోటు చేసుకొన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "మనం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను తొలగించాలి. వీటిని వ్యక్తులు లేదా ఏఐ సాయంతో హ్యాక్ చేసే ప్రమాదం ఉంది. ఇది దేశానికి నష్టాన్ని కలిగిస్తుంది"అని మస్క్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్యూర్టో రికోలో ఇటీవల తలెత్తిన ఎన్నికల వివాదాల కారణంగా అక్కడి అధికారులు ఈవీఎంల భద్రతపై దృష్టి సారించారు. యూఎస్ మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నెడీ సమీప బంధువు రాబర్ట్ ఎఫ్ కెన్నెడీ జూనియర్ ఈ హ్యాకింగ్‌పై మాట్లాడుతూ "ప్యూర్టో రికోలో నిర్వహించిన ప్రైమరి ఎన్నికల్లో ఈవీఎంల అవకతవకలు చోటు చేసుకొన్నాయి. పేపర్ ట్రయిల్ ఉంది కాబట్టి సమస్యను గుర్తించగలిగాము. లేదంటే ఏమి జరిగేదో.. ఈ సమస్యలను నివారించడానికి పేపర్ బ్యాలెట్‌లను తిరిగి తీసుకురావాలి, అలా చేస్తే ప్రతి ఓటు లెక్కించే అవకాశం ఉంటుంది" అని పేర్కొన్నారు

# ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఇవ్వాలి

ముందడుగు పశ్చిమ బెంగాల్



ఒక శాతం రిజర్వేషన్ తప్పకుండా కల్పించాలి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో ట్రాన్స్‌జెండర్లకు ఒక శాతం రిజర్వేషన్ తప్పకుండా కల్పించాలని కలకత్తా హైకోర్టు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాల్లో సమానమైన విధానాన్ని అవలంబిస్తున్నదని పేర్కొన్న కోర్టు, అయితే వారికి ఇంకా రిజర్వేషన్లు కల్పించలేదని పేర్కొంది. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో ట్రాన్స్‌జెండర్లకు ఒక శాతం రిజర్వేషన్ కల్పించాలని జస్టిస్ రాజశేఖర్ మంథా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2014లో, టీఈటీ 2022లో విజయం సాధించిన లింగమార్పిడి వ్యక్తి చేసిన పిటిషన్ పై హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. కానీ కౌన్సెలింగ్ కానీ ఇంటర్వ్యూకు కాని పిలవబడలేదు. శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వులో, పార్ట్ 3 కింద వారి హక్కులను పరిరక్షించే ఉద్దేశ్యంతో హిజ్రాలు, నపుంసకులు, బైనరీ జెండర్‌లను మినహాయించి, 'మూడవ లింగం'గా పరిగణించాలని 2014లో సుప్రీంకోర్టు ప్రకటించినట్లు జస్టిస్ మంథా పేర్కొన్నారు. అత్యున్నత న్యాయస్థానం లింగమార్పిడి వ్యక్తుల స్వీయ గుర్తింపు లింగాన్ని నిర్ణయించే హక్కును కూడా సమర్థించింది. అలాగే మగ, ఆడ లేదా మూడవ లింగం వంటి వారి లింగ గుర్తింపుకు చట్టపరమైన గుర్తింపును మంజూరు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

# అత్యాచారాలకు గంజాయి, డ్రగ్సే కారణం

**ఆరేళ్ల చిన్నారి హత్య ఘటన స్థలం సందర్శన**
**మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు పరిశీలన**




ముందడుగు పెద్దపల్లి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆరేళ్ల చిన్నారిపై లైంగిక దాడి, హత్య ఘటన స్థలాన్ని మంత్రి సీతక్క, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే విజయ రమణారావుతో కలిసి ఆదివారం పరిశీలించారు. అనంతరం బాలిక కుటుంబాన్ని పరామర్శించారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైస్ మిల్‌లో ఘటన స్థలాన్ని పరిశీలించి రామగుండం సీపీ శ్రీనివాస్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ఎక్కడో ఒక చోట ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. దీనికి కారణం గంజాయి, డ్రగ్స్ వాడకమేనని ఆమె తెలిపారు. గంజాయి, డ్రగ్స్ పై ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోందని మంత్రి సీతక్క అన్నారు. మత్తుకు అలవాటు పడి వావి వరస అనే తేడా లేకుండా ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారని మంత్రి తెలిపారు. తల్లిదండ్రుల మధ్య పడుకున్న చిన్నారిని ఎత్తుకెళ్లి లైంగికదాడి చేసి హత్య చేసిన ఘటన చాలా బాధాకరమన్నారు. ఈ ఘటన పై ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. రాత్రి వేళలో పోలీసులు గస్తీ పెంచాలన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# అత్యాచార నిందితుడిని వెంటనే ఉరి తీయండి

**కరీంనగర్ గీతా చౌరస్తాలో నిరసన ప్రదర్శన**

ముందడుగు కరీంనగర్

తల్లిదండ్రుల పక్కన నిద్రిస్తున్న 6 సంవత్సరాల సహస్ర పాపని ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి చంపేసిన నిందితుడిని బాహాటంగా ఉరి తీయాలి. ఫోక్స్ యాక్ట్ కింద ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా ఒకే రోజులో తీర్పు వెలువరించాలని ఆదివారం రోజున గీతా భవన్ చౌరస్తాలో కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన చేశారు. ఈ నిరసనలో కుల మత రాజకీయాలకు అతీతంగా దాదాపు 50 మంది పాల్గొన్నారు. తల్లి దండ్రులు ఇకనైనా మేల్కొని ఇలాంటి దుర్మార్గులకు ఉరి తీసే వరకు పోరాడాలి. చిన్న పిల్లలపై అఘాయిత్యాలు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట శ్యాం కుమార్, బెల్లపు కరుణాకర్, కొల్లూరి కుమార్, తుమ్మల పెల్లి అనిల్ రావు, పిట్టల మహేష్, వి. రమణాచారి, గుణశీల్, రాజు, కుకట్ల కుమార్ స్వామి, దేశెట్టి రాజు, మాదాసు సుమన్, బెల్లపు శివ, అద్దునూరి రోహిత్, బూత్కూరి అఖిల్, బబ్బు, సన్ని, నగబాబు, ప్రశాంత్ పాల్గొన్నారు .



5 MOVIE NEWS సినిమా

ముందడుగు

ఆదివారం, 16-6-2024, హైదరాబాద్



## డాక్టర్ కావాలనుకున్నా..

ఉప్పెన సినిమాతో ప్రేక్షకులకు చేరు వైన కథానాయిక కృతిశెట్టి తొలి సినిమాతోనే భారీ విజయం అందుకుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వంద కోట్ల వసూలు చేసిన విషయం తెలిసిందే. అప్పటికి ఆమె వయసు పదిహేడేళ్లు, ఊహించని ఈ విజయం గురించి “అంతపెద్ద హిట్ అవుతుందనుకోలేదు” అంటూ గత స్మృతులను నెమరువేసుకున్న కృతి “ఒక వైపు చదువు సాగిస్తూనే మరోవైపు మోడలింగ్ మొదలుపెట్టా. ఆ క్రమంలో ‘ఉప్పెన’ బృందం నుండి పిలుపు అందింది. సినిమా చేస్తున్న సమయంలో పోస్టర్ విడుదల కాగానే, వరుసగా అవకాశాలు నన్ను వెతుక్కుంటూ వచ్చాయి. అలా నా సినీ ప్రయాణం మొదలైందని” చెప్పుకొచ్చింది. మరికొన్ని విషయాలను జతపరుస్తూ “డాక్టర్ కావాలనుకున్నా.. సినిమాల మూలంగా అది కుదరక, ఇప్పుడు సైకాలజీ చదువుతున్నా” అని తెలిపిన కృతి ఇటీవల విడుదలైన ‘మ నమే’ చిత్రంతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. తద్వారా తనకు నటిగా గుర్తింపునిచ్చిన తెలుగు సిని మాతో ఈ ఏడాది తొలి విజయం పొందిన కృతి, తాను నటించిన తమిళ, మలయాళ చిత్రాలతో త్వరలో అక్కడి ప్రేక్షకు లను అలరించనుంది.




## మార్కో రుద్రరూపం

మలయాళ నటుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం ‘మార్కో’. ముకుందన్ ఇంతకుముందు ‘జనతా గ్యారేజ్, ‘భాగమతి వంటి చిత్రాల్లో నటించి తెలుగు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇప్పుడు ‘మార్కో’లో ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. యాక్షన్ జానర్లో రానున్న ఈ సినిమాకు ‘మైఖేల్’, ‘ది గ్రేట్ ఫాదర్’ ఫేమ్ హనీఫ్ అదేని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకొంటోంది. తాజాగా మేకర్స్ ఫస్టు కన్ను సామాజిక మాధ్యమాల ద్వారా విడుదల చేశారు. ఈ సినిమా ఇదే సంవత్సరం ప్రేక్షకుల ముందుకు రానుండగా, ట్రైలర్ను త్వరలో విడుదల చేయనున్నట్టు చిత్రబృందం వెల్లడించింది. తెలుగు, తమిళ, మళయాల తది తర భాషల్లో రానున్న ఈ సినిమాను క్యూబ్స్

## ‘దేవర’ రాకకు మార్గం సుగమం



కొత్త విడుదల తేదీతో ‘దేవర’ రాకకు మార్గం సుగమం అయింది. కాగా ఎన్టీఆర్ తర్వాతి సినిమా పనులు కూడా వేగం పుంజుకుంటున్నాయి. పూర్వ నిర్మాణ పనుల్లో భాగంగా ముఖ్య నటీనటుల ఎంపిక పూర్తి చేయాల నుకున్న చిత్ర బృందం ఎన్టీఆర్ సినిమా కోసం ఇద్దరు నటులను ఖాయం చేశారని సమాచారం. వారే బాబీ డియోల్, రష్మిక మందన్న. ఇప్పటికే పలు భారీ చిత్రాలలో ప్రతినాయక, కథానాయిక పాత్రల్లో నటిస్తూ అందరి దృష్టినీ ఆకర్షి స్తున్న వీరిద్దరినీ, ఎన్టీఆర్ కథానాయకుడిగా తాను చేయనున్న సినిమా కోసం ప్రశాంత్ నీల్ ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. ‘దేవర’ తొలి భాగం చిత్రీకరణ తుది దశకు చేరుకోగా, తొలి బాలీవుడ్ చిత్రమైన ‘వార్ 2’ని ఎన్టీఆర్ పూర్తి చేయాల్సి ఉంది. ఆ ‘వార్’ ముగిశాకే నీల్ సినిమా సెట్స్పైకి వెళ్లనుంది. ఎన్టీఆర్ ఆర్ట్స్, మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందనున్న ఈ సినిమాకి ‘డ్రాగన్’ అనే పేరు పరిశీలనలో ఉంది. వివిధ దేశాల్లో ఈ సినిమా చిత్రీకరణ సాగనుండగా, తొలి షెడ్యూల్ మొరాకోలో జరుగనుందట.




## గురుశిష్యుల నేపథ్యంలో..

రాజేంద్రప్రసాద్, శ్యామ్ సెల్వన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కనున్న ‘నిమ్మకూరు మాస్టారు’ చిత్రం పూజా కార్యక్ర మాలతో ఆరంభమైంది. గురుశిష్యుల నేపథ్యంలో రూపొందనున్న ఈ సినిమాతో ప్రముఖ సంగీత దర్శకుడు మాధవ పెద్ది సురేశ్ మనవడు శ్యామ్ సెల్వన్ తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం కానున్నారు. అముదేశ్వర్ దర్శకుడిగా జె.ఎం. సినీ ఫ్యాక్టరీ పతాకంపై జె.ఎం.ప్రదీప్ రెడ్డి నిర్మి స్తున్న ఈ సినిమాకి స్వరకర్తగా వ్యవహరిస్తున్న మాధవపెద్ది సురేశ్ మాట్లా డుతూ “మా కుటుంబం నుంచి ఐదవ తరానికి చెందిన వ్యక్తి సినిమాల్లోకి వస్తు న్నాడు. నా తొలి సినిమా ‘హైహై నాయకా’ నుండి నా ప్రయాణంలో భాగమైన జొన్న విత్తుల రామలింగేశ్వరరావు ఈ సినిమాకి సాహిత్యం అందిస్తున్నారు” అని తెలిపారు. ఈ నెల 25 నుంచి రాజమండ్రి పరిసరాల్లో చిత్రీకరణ జరుగనున్న ఈ సినిమాను ఇదే ఏడాది చివర్లో విడుదల చేయనున్నారు.